# మోహనరాగం



**ఆమె పాట మోహనం**
**ఆమె మోము సమ్మోహనం**
**ఆమె మాట మమతల మూట**
**ఆమె బాట పాటల పల్లకి**
**ఆమె పాట అనురాగ చందన లేపనం**

జీవితంలో ఎప్పటికైనా మంచి గాయనిగా స్థిరపడాలనేది తన జీవిత లక్ష్యం అని అంటోంది మమతా మోహన్‌దాస్. మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించిన మమత 2005లో తమిళ చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమైంది. సినీనటిగా పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మమత నటనతోనే కాకుండా పాటలతో కూడా ప్రేక్షకులను సమ్మోహితుల్ని చేస్తోంది. 2005 సంవత్సరం నుంచి ఇప్పటివరకు దాదాపు మలయాళం, తెలుగు, కన్నడం భాషా చిత్రాల్లో నటించింది. పదకొండు చిత్రాల్లో నటనతోపాటు తన గానాన్ని కూడా ప్రేక్షుకులకు అందించింది. 'యమదొంగ' చిత్రం ద్వారా తెలుగు తెరపై మోహనరాగం ఆలపించింది. యువ హృదయాలను రాగాల పల్లకిలో ఊరేగించింది. తనకు మోటార్ సైకిల్ రైడింగ్ అంటే చాలా ఇష్టమని, 200 కి.మీ. స్పీడ్‌లో మోటార్ రేస్‌లో పాల్గొనాలనేది తన కోరికని చెబుతోంది ఈ పొడుగు కాళ్ళ సుందరాంగి. పలు చిత్రాల ద్వారా పాటకి అందం చేకూర్చి తెలుగు అభిమానులను సమకూర్చుకున్న మమత ప్రస్తుతం 'కేడి' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను మరోసారి అలరించనుంది.

అసలు పేరు: మమత మోహన్‌దాస్

ముద్దు పేరు: మోల్, మమ్స్

పుట్టిన ప్రదేశం: కొజికొడి (కేరళ)

పుట్టిన తేదీ: నవంబర్ **14, 1985**

ఎత్తు: **5** అడుగుల **7** అంగుళాలు

వృత్తి: మోడలింగ్, నటన

చదువు: బి.ఎస్.సి

మొదటి చిత్రం: యమదొంగ

అభిరుచులు: సంగీతం వినడం, షాపింగ్ చేయడం, ఎంతదూరమైనా విసుగు, విరామం లేకుండా ఆనందంగా డ్రైవ్ చేయడం అంటే చచ్చేంత ఇష్టం.

నాలో నాకు నచ్చేది: ఆత్మవిశ్వాసం

నచ్చనిది: అతి సెన్సిటివ్‌గా వుండడం.

అందం రహస్యం: విపరీతంగా మంచినీళ్ళు తాగడం

లక్ష్యం: మంచి గాయని కావడం

అభిమాన నటుడు: అమితాబ్‌బచ్చన్

ఇష్టమైన రంగు: తెలుపు

ఇష్టమైన వంటలు: అరబిక్ వంటలు

కల: నేను పెళ్ళి చేసుకోబోయే వ్యక్తి మా నాన్నలా వుండాలనేది నా కోరిక. ఐమీన్ మా నాన్నలా మంచి నడవడిక, మంచి గుణం కలిగి వుండాలి.

నేను ఇతరులకు చెప్పే సందేశం: సంయమనం పాటించాలి, ఆనందంగా వుండాలని.

– శిరీష





# శివరాత్రి జాగారం కోటితీర్థ స్నాన ఫలం

## శివ సాన్నిధ్యం పరమపుణ్యం
## శివ నామస్మరణ పాపహరణం
## శివపూజ సర్వవేళలా శుభకరం
## శివుని ధ్యానం లోకానికి ఉపకారం
## శివసహస్ర నామపఠనం
## సర్వులకు శ్రేయస్కరం

ఈ నెల పన్నెండో తేదీ మహాశివరాత్రి.

ఈ పర్వదినం నాడు ఉత్సవాలు జరపడానికి ద్వాదశ జ్యోతిర్లింగాలు, పంచారామాలు, అనేకానేక పట్టణాల్లో, గ్రామాల్లో వున్న శివాలయాలు సన్నద్ధమవుతున్నాయి. భక్త జనసందోహం ఆ శివక్షేత్రాలకు తరలి రావడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నది. మన రాష్ట్రంలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్రాక్షారామం, ముక్తేశ్వరం, భీమవరం, పాలకొల్లు, వేములవాడ, కాళేశ్వరం మొదలయిన ప్రాంతాల్లోని శైవక్షేత్రాలు శివరాత్రి ఉత్సవాలకు ఘనంగా ముస్తాబవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు ఇతర రాష్ట్రాలలోనూ శివాలయాల్లో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి.

***

నిత్యం పాపాలు చేసేవారు, తెలియకనే తప్పులు చేసేవారు, అసూయాద్వేషాలతో సతమత మయ్యేవారు సైతం మహాశివరాత్రి రోజున శివుని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. లోక నైజాన్ని గమనిస్తే మనిషి జీవితానికీ, పూజాదికాలకీ సంబంధం వున్నట్టు కనిపించదు. అయినప్పటికీ పండగ రోజుల్లో పూజించడం ఆనవాయితీ అయ్యింది.

ప్రపంచం అనేకానేక వైరుధ్యాలమయం. ఒకవైపున అరాచకంగా జీవిస్తూనే మరోవైపున భగవానుడి కరుణాకటాక్షాల కోసం అర్రులు చాచడం మానవనైజం. వాస్తవ జీవితంలో పరమ క్రూరంగా, పరమ నీచంగా బతికేవారు భగవంతుని ముందు మోకరిల్లడం, తన అహాన్ని వదిలి నమస్కరించడం తెలిసిందే. పండగల సమయాన, పుణ్యదినాలలో పాపప్రక్షాళన కోసం ఉపవాసాలు చేయడం, జాగారం చేయడం సంప్రదాయమైంది. ఏ పాపమూ చేయనివారు కూడా కొన్ని పర్వదినాలలో ఉపవాసాలు చేస్తారు. దైవనామస్మరణలో గడుపుతారు. దైవదర్శనం కోసం క్యూలు కడతారు. దేవాలయాల్లో అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

దేవుడు అనేవాడు లేకపోతే మనిషికి దిక్కు ఎవరనిపిస్తుంది భక్త సమూహాల ఉద్వేగాల్ని గమనిస్తే. వేలు, లక్షలుగా దేవాలయాలకు తరలి రావడం వెనుక మానవనైజంలోని భీతి, అమాయకత్వం, కొంతవరకు

**ప్రత్యేక వ్యాసం**

**వై.వసంత**

